Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No.3] AMARAVATI, WEDNESDAY, 7th FEBRUARY, 2024.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 7th February, 2024.

### L. A. Bill No. 3 of 2024

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF APPOINTMENTS TO PUBLIC SERVICES AND RATIONALIZATION OF STAFF PATTERN AND PAY STRUCTURE) ACT, 1994.

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy-Fifth Year of Republic of India as follows:-

**1.** 1. This Act may be called as the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalization of Staff Pattern and Pay Structure) (Amendment) Act, 2024. Short title and commencement.

2. Clause (i) of Section 2 shall be deemed to have come into force w.e.f. 25-11-1993, being the date of coming to force of the AP Ordinance 8 of 1993 since replaced by Act 2 of 1994.

3. Clause (ii) of Section 2 shall be deemed to have come into force w.e.f. 01-09-2004 the date of introduction of the National Pension System introduced by the Union of India as adopted by the Government of Andhra Pradesh.

4. the remaining Clauses (iii) and (iv) of Section 2, shall come into force on such date as the State Government may, by notification, appoint.

insertion of new sections 7B, 7C, 7D and 7E

Act No.2 of 1994.

**2.** In the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalization of Staff Pattern and Pay Structure) Act, 1994, after Section 7A, the following new sectjons shall be inserted, namely,-

(i) **"7B. Commencement of qualifying service for pension of regularised persons:** Notwithstanding anything to the contrary in any law for the time being in force, including the Andhra Pradesh Revised Pension Rules, 1980, the qualifying service for pension of persons regularised in service, in pursuance of Act 2 of 1994, shall commence only with effect from the date of regularisation of such service.".

(ii) **"7C. Applicability of pension system:** The persons whose services are regularised on or after 01-09-2004, shall be eligible to avail pensionary benefits only under the National Pension System as adopted by the Government and as amended from time to time, or any other pension system brought into effect by the Government.".

(iii) **"7D. Protection of action:**

(a) The pensions disbursed to persons, reckoning the qualifying service from a date earlier to the date of regularisation, whether in pursuance of an order of a Court, Tribunal or otherwise, which has attained finality shall be continued and no amounts shall be recovered.

Provided that where such pensions are fixed subject to result of Special Leave Petitions and Writ Appeals, the same would be governed by the provisions of this Act.

(b) The persons who are rendered eligible to pensions calculated under Andhra Pradesh Revised Pension Rules, 1980 even though regularised after 01.09.2004 in pursuance of an order of a court, tribunal or otherwise which have attained finality shall be continued and not be recovered.

Provided that where such pensions are fixed subject to result of Special Leave Petitions and Writ Appeals, the same would be governed by the provisions of this Amending Act.

**(iv) 7E.** Notwithstanding anything contained in any judgment, decree or order of any court, tribunal or other authority, the claims for pensions contrary to Section 7B & 7C hereinabove shall stand abated and accordingly.

(a) No suit or proceedings or other proceedings shall be instituted, maintained or continued in any court or tribunal or other authority by persons who are working as full time NMR, daily wage or consolidated pay or part time employee against the Government for pensions otherwise than in accordance with Sections 7B & 7C as substituted under this Act.

(b) No court shall enforce any judgment or decree directing grant of pensions otherwise than in accordance with Section 7B & 7C. All proceedings pending in court or tribunal claiming pension otherwise than in accordance with hereinabove prescribed shall abate.

## STATEMENT OF OBJECTS AND REASONS

The objectives of Act No. 2 of 1994 and the circumstances leading to the amendments to the said Act vide Act 3 of 1998 and Act 27 of 1998 have been noticed by the Hon'ble Supreme Court in the judgement reported in the case of A. Manjula Bhashini and Ors v. Managing Director, Andhra Pradesh Women's Cooperative Finance Corporation Ltd and Anr reported in (2009) 8 SCC 431. The consequences arising from the orders of regularization issued in individual cases either in pursuance of Orders of Court or otherwise were made clear in a Memo issued by the Government dated 01.09.1997 in Memo No. 573/225/A3/PC/III/97 to the effect "that any regularization of services shall be reckoned only prospectively from the date of issue of regularization orders and not from any previous date for the purpose of benefits concerned, including pensionary benefits, and therefore cases for counting of service for pension and any other purposes for the period prior to the effective date of regularization cannot be acted upon." However, the Hon'ble High Court in a set of judgements including in Devarakonda Srilakshmi v. Government of A.P. reported in 2010 (2) ALD 165 and in the case of State of A.P. rep., by its Secretary, Finance and Planning v. M. Raja Rao reported in 2016 (4) ALD 662 held that having regard to the specific provisions contained in A.P. Revised Pension Rules, 1980 more particularly Rules 13 and 14, the service rendered by the employees prior to regularization is to be reckoned for the grant of pension.

The objectives of Act 2 of 1994 and its amendments were inter alia to prohibit continuous engagement of employees on daily wage basis or part time basis and also to provide a one-time measure for regularization effective from the dates of regularization which is linked to the availability of sanctioned posts and the fulfilment of conditions prescribed in G.O. Ms. No. 212 Finance (FW.PC.III) Department, dated 22.04.1994 and G.O.(P) No. 112 Finance (FW.PC.III) Department, dated 23.7.1997. It was not in the contemplation of the State to provide for reckoning of service rendered prior to the date of regularization for the purposes of pension as applicable prior to 01.09.2004 having regard to the enormous drain on the State exchequer in relation to the subject matter. The appointments made which are subject matter of regularization under Act 2 of 1994 are clearly in the context of the prevailing situations sought to be remedied as a one-time measure. The absence of a legislated provision as regards to the above subject matter has resulted in various directions issued by Courts from

time to time on the touchstone of the Andhra Pradesh Revised Pension Rules, 1980.

The context of Rule 13 of the Andhra Pradesh Revised Pension Rules, 1980 would have no application having regard to the circumstances leading to the framing of a one-time scheme for regularisation object sought to be achieved vide amendments to Act 2 of 1994. The above Rule 13 of APRPR 1980 is proviso made "subject to" some other provisions/rules and it conveys the idea that "subject to" shall yield to another provision to which it is made "subject" and cannot be considered on par with a non-obstinate clause. In this context Rule 2 of APRPR, 1980 deals with application of the Pension Rules, 1980. On further reading of the above Rule 2 (g)(i) of APRPR, 1980, it is quite clear that the APRPR 1980 shall not applied to all Government servants appointed on or after 01.09.2004 to services and posts in connection with the affairs of the State which are borne on pensionable establishment whether temporary or permanent. Rule 2(g)(ii) to (v) deals with the non-applicability of the APRPR, 1980 to various sectors of the Government as contemplated under Article 12 of Indian Constitution. On conjoint reading Rule 2(g)(i) with Rule 13, it is crystal clear that Rule 13 is a "subject to proviso and shall yield to Rule 2(g)(i) of APRPR 1980. In view of the above legal position no appointment made after 01-09-2004 shall have any kind of pensionary benefits & in view of the affirmative rule position i.e., 2(g)(i) that the APRPR 1980 rules shall not apply to all the Government servants to appointed on or after 01-09- 2004 to any service or post. As such, the service rendered prior to 01-09-2004 in any post either on temporary, adhoc, part time, full time, daily wage, NMR, contingent basis cannot be considered for any purpose including as qualifying service, post 01-09-2004 appointments made or services regularised.

The contents of the Memo dated 01.09.1997, reflects the fact that in the absence of statutory framework therefor has resulted in the situation as of today wherein approximately Rs.10,600 crore amount is required to be paid in pursuance of the orders of the Court and the amount is further likely to grow upon conclusion of litigation in those matters. The total number of persons regularized in pursuance of G.O. Ms. No. 212 Finance (FW.PC.III) Department, dated 22.04.1994 and G.O.(P) No. 112 Finance (FW.PC.III) Department dated 23.7.1997 after 01.09.2004 is approximately 5,500 and financial implications on account of pension benefits is likely to be

Rs.8,800 crore. The total number of persons regularized in pursuance of the above stated GOs prior to 01.09.2004 is approximately 3,500 and financial implications on account of retrospective pension benefits is likely to be Rs.1,800 crore.

The consolidated statement showing the financial implications is as follows:

| Sl.No. | Description | Appx. |
|---|---|---|
| 1 | Total number of persons regularized after 01-09-2004 | 5,500 |
| | implications for each person(if 20 years lifespan is considered, including family pension post-retirement i.e.,01-07-2020) | 1,60,50,000/- |
| | Total: 1,60,50,000 **X** 5,500) | **8,800 crore** |
| 2 | Total number of persons regularized before 01-09-2004 | 3,500 |
| | implications for each person (if 20 years life span & 10 increments considered, including family pension post- retirement i.e.,01-07-2020) | 51,75,000/- |
| | Total:(51,75,000 **X** 3,500) | **1,800 crore** |
| | **Grand Total** | **10,600 Cr** |

However, in the recent past, the Government had to effect the regularisation with retrospective effect, of the services of several persons whose services are regularised with prospective effect, & who approached the Hon'ble Tribunals & High Courts, and obtained favourable orders for the regularisation of their services with retrospective effect, in spite of appeals filed by the Government, inter-alia in the following cases;

(a) Agriculture & Cooperation (Sericulture) Department: Field Assistants in the W.P. Nos. 4289/2020, 4290/2020, 4592/2020, 4593/2020, 4596/2020, 4663/2020, 4595/2020, 4599/2020, 4600/2020, 4597/2020, 4603/2020, 4288/2020, 14940/2019 and 5001/2020.

(b) MA&UD Department: Class IV employees in the W.P. Nos. 20635/2012. 22564/2012 and 36199/2017.

(c) School Education Department: In the case of Part Time Vocational Instructors in the W.P. Nos. 1425/2019, 973/2020 & batch.

In the above cases, in spite of appeals filed in the court, since no stay could be obtained, the Government was compelled, in the teeth of the contempt proceedings, to implement the regularisation from retrospective effect, subject to the outcome of the appeals.

Having regard to the recurrence of such situations and further drain on the exchequer which is likely to be caused, in overarching public interest, the Legislature deems it necessary to remove the basis of the rulings of the Courts as reflected in the above referred judgments which have been followed in various other judgments rendered by the Andhra Pradesh Administrative Tribunal and the High Court while the SLPs arising therefrom have also been dismissed. In relation to a few orders which have been passed, SLPs have also been preferred and matters are pending adjudication before the Supreme Court, but, stay is granted by the Supreme Court. However, SLPs have not been filed in all such matters resulting in a situation where in the Government had complied with the directions issued in a few matters, in few other matters SLPs are not filed and in a few SLPs, there is stay of operation of such directions issued by the High Court and Tribunal.

The Law on the subject issue is well reiterated by the Hon'ble Supreme Court of India in Civil Appeal No.1787 of 2023 vide judgement 24th March 2023, that there shall be a specific Rule under regularisation scheme for considering the service rendered as casual, contractual basis for treating the said service as Temporary Service and for the purpose of counting the service for pensionary / service benefits, in the absence of the any such rules or regularisation scheme, the services rendered as casual / contractual cannot be treated as temporary service and such service cannot be counted for pensionary / service benefits.

This bill seeks to give effect to the above decision.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance, Planning, Commercial Taxes,
Skill Development & Training and Legislative Affairs

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 and 2 of the Bill authorize the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance, Planning, Commercial Taxes,
Skill Development & Training and Legislative Affairs

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalization of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance, Planning, Commercial Taxes, Skill Development & Training and Legislative Affairs

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2024, ఫిబ్రవరి నెల, 7వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2024లోని 3వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) చట్టము, 1994ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

సంగ్రహనామము మరియు ప్రారంభము

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) (సవరణ) చట్టము, 2024 అని పేర్కొనవచ్చును.

(2) 2వ పరిచ్ఛేదములోని ఖండము (i), 1994లోని 2వ చట్టము ద్వారా మార్చబడిన 1993లోని 8వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము అమలులోనికి వచ్చిన తేదీ అయిన 25-11-1993వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

(3) 2వ పరిచ్ఛేదములోని ఖండము (ii), భారత ప్రభుత్వముచే ప్రవేశ పెట్టబడి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్వయించుకొనిన జాతీయ పింఛను విధానము ప్రవేశ పెట్టబడిన తేదీ అయిన 01-09-2004 నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

(4) 2వ పరిచ్ఛేదములోని మిగిలిన (iii) మరియు (iv) ఖండములు, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

కొత్త పరిచ్ఛేదములు 7బీ, 7సీ, 7డీ, 7ఈ లను చొప్పించుట. 1994లోని 2వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) చట్టము, 1994లోని 7ఏ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా,-

(i) **"7బీ. క్రమబద్ధీకరణ చేయబడిన వ్యక్తుల పింఛను కొరకు అర్హమైన సర్వీసు ప్రారంభము:** ఆంధ్రప్రదేశ్ సవరించిన పింఛను నియమావళి, 1980తో సహా ప్రస్తుతము అమలులో ఉన్న ఏదేని శాసనములో అందుకు విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికీ, 1994లోని 2వ చట్టము ననుసరించి సర్వీసులో క్రమబద్ధీకరించబడిన వ్యక్తుల పింఛను కొరకు అర్హమైన సర్వీసు, అట్టి సర్వీసు క్రమబద్ధీకరణ తేదీ నుండి మాత్రమే ప్రారంభమగును.".

(ii) **"7సీ. పింఛను విధానము వర్తింపు:** 1-9-2004వ తేదీన లేదా అటు పిమ్మట సర్వీసులు క్రమబద్ధీకరించబడిన వ్యక్తులు ప్రభుత్వము ఆమోదించినట్లుగా మరియు ఆయా సమయములలో సవరించినట్లుగా జాతీయ పింఛను విధానము లేదా ప్రభుత్వముచే అమలులోనికి తీసుకురాబడిన ఏదేని ఇతర పింఛను విధానము క్రింద మాత్రమే పింఛను ప్రయోజనము పొందుటకు అర్హులగుదురు.".

(iii) "7డీ. రక్షణ చర్య :

(ఎ) న్యాయస్థానము, ట్రిబ్యునల్ యొక్క ఉత్తరువును పురస్కరించుకొని లేదా ఇతర విధంగా క్రమబద్ధీకరణ తేదీకి పూర్వపు తేదీ నుండి అంతిమంగా ఖరారు చేయబడిన అర్హత సర్వీసును లెక్కించిన వ్యక్తులకు పంపిణీ చేసిన పింఛన్లను కొనసాగించవలెను మరియు ఏవిధమైన మొత్తాలను తిరిగి రాబట్టరాదు.

అయితే, స్పెషల్ లీవ్ పిటీషన్లు మరియు రిట్ అపీళ్ళ ఫలితానికి లోబడి నిర్ధారించబడిన అట్టి పింఛన్లు, ఈ చట్టములోని నిబంధనల ద్వారా నియంత్రించబడవలెను.

(బి) న్యాయస్థానము, ట్రిబ్యునల్ ఉత్తరువును పురస్కరించుకొని లేదా ఇతర విధంగా 01-09-2004 తరువాత అంతిమంగా ఖరారు పొంది క్రమబద్ధీకరించబడినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ సవరించిన పింఛను నియమావళి, 1980 ప్రకారం గణించి పింఛన్లకు అర్హత పొందిన వ్యక్తులకు కొనసాగించవలెను మరియు తిరిగి రాబట్టరాదు.

అయితే, స్పెషల్ లీవ్ పిటీషన్లు మరియు రిట్ అపీళ్ళ ఫలితానికి లోబడి నిర్ధారించబడిన అట్టి పింఛన్లు, ఈ చట్టములో సవరించబడిన నిబంధనల ద్వారా నియంత్రించబడవలెను.

(iv) 7ఈ. ఏదేని న్యాయస్థానము, ట్రిబ్యునల్ లేదా ఇతర ప్రాధికార సంస్థ యొక్క ఏదేని తీర్పు, డిక్రీ లేదా ఉత్తరువులో ఏమి ఉన్నప్పటికినీ, పైన తెలిపిన 7బీ మరియు 7సీ పరిచ్ఛేదములకు విరుద్ధముగా పింఛన్ల కొరకు చేయు క్లెయిమ్‌లు తదనుసారంగా రద్దు కావలెను:

(ఎ) పూర్తికాలపు ఎన్‌ఎమ్‌ఆర్, దినసరి కూలి లేదా ఏకీకృత వేతనం లేదా భాగకాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న వ్యక్తులు, పింఛనుల కొరకు ఈ చట్టము క్రింద ఉంచబడిన 7బీ మరియు 7సీ పరిచ్ఛేదముల ననుసరించి ఇతర విధంగా ఏదేని న్యాయస్థానము లేదా ట్రిబ్యునల్ లేదా ఇతర ప్రాధికార సంస్థలో ప్రభుత్వముపై దావా లేదా ప్రొసీడింగులు లేదా ఇతర ప్రొసీడింగులను దాఖలు చేయరాదు, నడపరాదు లేదా కొనసాగించరాదు.

(బి) 7బీ మరియు 7సీ పరిచ్ఛేదముల ననుసరించి, పింఛనుల మంజూరుకు ఇతర విధంగా ఆదేశిస్తున్న ఏదేని తీర్పు లేదా డిక్రీని న్యాయస్థానము అమలు చేయరాదు. పైన విహితపరచబడిన దాని ప్రకారంగా ఇతర విధంగా పింఛనును క్లెయిము చేస్తూ న్యాయస్థానము లేదా ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రొసీడింగులు రద్దు అగును.

## ఉద్దేశాలు - కారణాలు

1994లోని 2వ చట్టము యొక్క ఉద్దేశములను మరియు 1998లోని 3వ చట్టము మరియు 1998లోని 27వ చట్టము ద్వారా సదరు చట్టపు సవరణలకు దారితీసిన పరిస్థితులను, (2009) 8 ఎస్‌సిసి 431లో రిపోర్టు చేసిన ఎ. మంజుల భాషిణి మరియు ఇతరులు-వర్సెస్-మేనేజింగు డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ మరియు మరొకరి కేసులో ఇచ్చిన తీర్పులో గౌరవ సర్వోన్నత న్యాయస్థానము గమనించింది. పింఛను ప్రయోజనములతో సహా సంబంధిత ప్రయోజనముల నిమిత్తం ఏవేని సర్వీసుల క్రమబద్ధీకరణ, ఏదేని పూర్వపు తేదీ నుండి కాకుండా క్రమబద్ధీకరణ ఉత్తరువులను జారీచేసిన తేదీ నుండి భవిష్యత్తుకు మాత్రమే లెక్కించవలెనని, వ్యక్తిగత కేసులలో జారీచేసిన క్రమబద్ధీకరణ ఉత్తరువుల నుండి అవి న్యాయస్థాన ఉత్తరువులను పురస్కరించుకొని గాని లేదా ఇతర విధముగా గాని ఉత్పన్నమైన పర్యవసానములు, 1-9-1997వ తేదీన ప్రభుత్వముచే జారీ చేయబడిన మెమో నెం.573/225/ఎ3/పిసి/III/97లో స్పష్టముగా తెలియజేయడమైనది. అందుచేత, క్రమబద్ధీకరణ అమలు తేదీకి ముందు కాలావధికి పింఛను మరియు ఏవేని ఇతర ప్రయోజనముల కొరకు సర్వీసు లెక్కింపు నిమిత్తం అట్టి కేసులపై తీసుకొనబడదు. అయితే, ఆంధ్రప్రదేశ్ సవరించిన పింఛను నియమావళి, 1980లో ఉన్న నిర్దిష్ట నిబంధనలను, మరీ ముఖ్యముగా 13 మరియు 14 నియమములను దృష్టిలో ఉంచుకొని క్రమబద్ధీకరణకు పూర్వము ఉద్యోగులు చేసిన సేవను పింఛను మంజూరు కొరకు లెక్కించవలెనని, 2010 (2) ఏఎల్‌డి 165లో రిపోర్టు చేసిన దేవరకొండ శ్రీలక్ష్మి వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేసు మరియు 2016 (4) ఏఎల్‌డి 662లో రిపోర్టు చేసిన ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రతినిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము వర్సెస్ ఎమ్.రాజారావు కేసుతో సహా మరి కొన్ని కేసులలోని తీర్పుల సముదాయంలో గౌరవ ఉన్నత న్యాయస్థానము తీర్పునిచ్చినది.

ఇతర విషయములతో పాటు, రోజువారి వేతన ప్రాతిపదికపై లేదా భాగకాలిక ప్రాతిపదికపై ఉద్యోగులను నిరంతరం నియమించుటను నిషేధించుటకు మరియు క్రమబద్ధీకరణ తేదీల నుండి క్రమబద్ధీకరణ అమలు కొరకు కూడా ఒక ఏకకాలిక చర్యను ఏర్పాటు చేయుట వంటివి 1994లోని 2వ చట్టము మరియు దాని సవరణల ఉద్దేశములుగా ఉండినవి. ఈ చర్య, మంజూరైన పోస్టులలోను మరియు 22-04-1994వ తేదీగల ఆర్థిక (ఎఫ్‌డబ్ల్యు.పీసి.III) శాఖ, జి.ఓ.ఎంఎస్‌నెం.212 మరియు 23.7.1997 తేదీగల ఆర్థిక (ఎఫ్‌డబ్ల్యు.పీసి.III) శాఖ జి.ఓ(పి) నెం.112లో విహితపరచిన షరతులను పూర్తిచేయుటలోనూ అనుసంధానము చేయబడినది. విషయాంశమునకు సంబంధించి రాష్ట్ర ఖజానాపై అమితమైన వ్యయభారమును దృష్టిలో ఉంచుకొని 1-9-2004 తేదీకి ముందు వర్తించదగునట్లుగా పింఛను ప్రయోజనముల నిమిత్తము క్రమబద్ధీకరణ తేదీకి పూర్వము చేసిన సర్వీసును లెక్కించుట కొరకు వీలు కల్పించుట రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశముగా లేదు. 1994లోని 2వ చట్టము క్రింద క్రమబద్ధీకరణ విషయాంశముగా

ఏర్పడినట్టి అట్లు చేయబడిన నియామకములు, ప్రస్తుత పరిస్థితుల సందర్భముగా ఒక ఏకకాలిక చర్యగా పరిష్కరించవలసినవని స్పష్టముగా తెలుస్తున్నది. పైన పేర్కొన్న విషయాంశమునకు సంబంధించి చట్టబద్ధమైన నిబంధన లేకపోవుటవలన, ఆంధ్రప్రదేశ్ పింఛను నియమావళి, 1980 గీటురాయిపై న్యాయస్థానములు ఆయా సమయములలో వివిధ ఆదేశాలను జారీచేశాయి.

1994లోని 2వ చట్టమునకు సవరణల ద్వారా సాధించుటకు ఉద్దేశించిన క్రమబద్ధీకరణ లక్ష్యము కొరకు ఏకకాలిక పథకమును రూపొందించుటకు దారితీసిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ సవరించిన పింఛను నియమావళి, 1980లోని 13వ నియమానికి చెందిన సందర్భము వర్తింపును కలిగియుండదు. పై ఏపిఆర్‌పిఆర్, 1980లోని 13వ నియమము, కొన్ని ఇతర నిబంధనలు/నియమములకు "లోబడి" చేయబడిన వినాయింపు మరియు "లోబడి" అనునది "విషయాంశము" చేయబడిన మరొక నిబంధనకు తావిచ్చును అనే భావనను కలుగజేస్తుంది మరియు అది ఒక మొండి నిబంధన కాని దానితో సమానముగా పరిగణించబడకూడదు. ఈ సందర్భములో ఏపిఆర్‌పిఆర్, 1980లోని 2వ నియమము, పింఛను నియమావళి, 1980 వర్తింపుతో వ్యవహరిస్తుంది. పై ఏపిఆర్‌పిఆర్, 1980లోని 2(జి)(i) నియమమును ఇంకనూ చదివిన మీదట, పింఛను యోగ్య సిబ్బంది వ్యవస్థలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారములకు సంబంధించిన సర్వీసులు మరియు పోస్టులకు 1-9-2004వ తేదీన లేదా ఆ తరువాత నియమించబడిన, శాశ్వతముగానైనా లేదా తాత్కాలికముగానైనా, ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఏపిఆర్‌పిఆర్, 1980 వర్తింప చేయబడదని పూర్తిగా స్పష్టమవుతుంది. 2(జి)(ii) నుండి (v) వరకు గల నియమము, భారత సంవిధానములోని 12వ అనుచ్ఛేదము క్రింద ఉద్దేశించినట్లుగా ప్రభుత్వమునకు చెందిన వివిధ రంగాలకు ఏపిఆర్‌పిఆర్, 1980 వర్తించక పోవుటతో వ్యవహరిస్తుంది. 13వ నియమముతో 2(జి)(i) నియమమును కలిపి చదివిన మీదట, 13వ నియమము, వినాయింపుకు లోబడి ఉన్నదని మరియు ఏపిఆర్‌పిఆర్, 1980లోని 2(జి)(i) నియమమునకు తావిచ్చును అని సుస్పష్టమవుతున్నది. పై న్యాయ స్థితి దృష్ట్యా, 1-9-2004 తేదీ తరువాత చేసిన ఏ నియామకమూ ఏ విధమైన పింఛను ప్రయోజనములను కలిగియుండదు మరియు అనుకూల నియమ స్థితి అంటే 2(జి)(i) దృష్ట్యాను ఏపిఆర్‌పిఆర్, 1980 నియమములు, ఏదేని సర్వీసు లేదా పోస్టుకు 1-9-2004వ తేదీన లేదా ఆ తరువాత నియమించబడిన ప్రభుత్వోద్యోగులందరికీ వర్తించదు. ఆ విధముగా, తాత్కాలిక ప్రాతిపదికపై లేదా అడ్‌హక్, భాగకాలిక, పూర్తికాలిక, రోజువారీ వేతన, ఎన్ఎంఆర్, కంటింజెంట్ ప్రాతిపదికపై ఏదేని పోస్టులో 1-9-2004కు ముందు చేసిన సర్వీసును అర్హత సర్వీసుగా ఉండుటతో సహా ఏదేని ప్రయోజనము కొరకు 1-9-2004వ తేదీ తరువాత చేయబడిన నియామకములకు లేదా క్రమబద్ధము చేయబడిన సర్వీసులకు పరిగణనలోకి తీసుకొనుటకు వీలుపడదు.

1-9-1997వ తేదీగల మెమోలోని విషయములు శాసనిక ఏర్పాటు లేని కారణంగా, న్యాయస్థాన ఉత్తరువుల ననుసరించి సుమారుగా రూ.10,600 కోట్ల మొత్తాన్ని చెల్లించవలసిన పరిస్థితి ఈ రోజున ఏర్పడినదన్న వాస్తవాంశమును తెలియజేస్తున్నాయి మరియు ఈ మొత్తము, అట్టి విషయాలలో వ్యాజ్యం ముగియునాటికి ఇంకనూ పెరగవచ్చును. 1-9-2004 తరువాత, 22-04-1994వ తేదీగల ఆర్థిక (ఎఫ్‌డబ్ల్యు.పిసి.III) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.212 మరియు 23-7-1997వ తేదీగల ఆర్థిక (ఎఫ్‌డబ్ల్యు.పిసి.III) శాఖ, జి.ఓ. (పి) నెం.112 ననుసరించి క్రమబద్ధము చేయబడిన వ్యక్తుల మొత్తం సంఖ్య సుమారు 5,500 మరియు పింఛను ప్రయోజనముల కారణముగా కాగల ఆర్థికపరమైన భారము రూ.8,800 కోట్లు. 01-09-2004కు ముందు పైన పేర్కొన్న జి.ఓ.ల ననుసరించి క్రమబద్ధము చేయబడిన వ్యక్తుల మొత్తం సంఖ్య సుమారు 3,500 మరియు పూర్వ వర్తింపు పింఛను ప్రయోజనముల కారణముగా కాగల ఆర్థికపరమైన భారము రూ.1,800 కోట్లు;

ఆర్థిక భారాన్ని తెలుపుతున్న ఏకీకృత పట్టిక ఈ క్రింది విధంగా ఉన్నది:

| క్రమ సంఖ్య | వివరణ | రమారమి |
|---|---|---|
| 1 | 01-09-2004 తరువాత క్రమబద్ధీకరించబడిన వ్యక్తుల మొత్తము సంఖ్య | 5,500 |
| | ఒక్కో వ్యక్తి వలన ఆర్థిక భారము (పదవీ-విరమణ తరువాత కుటుంబ పింఛనును కలుపుకొని, 20 సంవత్సరముల జీవిత కాలపరిమితిని పరిగణనలోనికి తీసుకున్నట్లయితే అనగా 01-07-2020) | 1,60,50,000/- |
| | మొత్తము : 1,60,50,000 × 5,500 | 8,800 కోట్లు |
| 2. | 01-09-2004కు ముందు క్రమబద్ధీకరించబడిన వ్యక్తుల మొత్తము సంఖ్య | 3,500 |
| | ఒక్కో వ్యక్తి వలన ఆర్థిక భారము (పదవీ విరమణ తరువాత కుటుంబ పింఛనును కలుపుకొని, 20 సంవత్సరముల కాలపరిమితి మరియు 10 ఇంక్రిమెంటులను పరిగణనలోనికి తీసుకున్నట్లయితే అనగా 01-07-2020) | 51,75,000/- |
| | మొత్తము : 51,75,000 × 3,500 | 1,800 కోట్లు |
| | వెరశి మొత్తము | 10,600 కోట్లు |

అయితే, భావి వర్తింపుతో సర్వీసులు క్రమబద్ధీకరణ చేయబడిన అనేకమంది వ్యక్తులు, గౌరవ ట్రిబ్యునల్స్ మరియు ఉన్నత న్యాయస్థానమును ఆశ్రయించారు. ఈ క్రింది కేసులలో ప్రభుత్వము ఇతర విషయాలతో పాటు అపీళ్ళు దాఖలు చేసినప్పటికి, తమ సర్వీసులను పూర్వపు వర్తింపుతో క్రమబద్ధీకరించాలని అనుకూల ఉత్తరువులను పొందినవారి సర్వీసులను, పూర్వపు వర్తింపుతో గడచిన ఇటీవల కాలములో ప్రభుత్వము క్రమబద్ధీకరణను అమలు చేయవలసియున్నది.

(ఎ) వ్యవసాయ మరియు సహకార (పట్టు పరిశ్రమ) శాఖ: డబ్ల్యు.పి. నెంబర్లు.4289/2020, 4290/2020, 4592/2020, 4593/2020, 4596/2020, 4663/2020, 4595/2020, 4599/2020, 4600/2020, 4597/2020, 4603/2020, 4288/2020, 14940/2019 మరియు 5001/2020లలో క్షేత్ర సహాయకులు.

(బి) ఎంఎ మరియు యుడి శాఖ: డబ్ల్యు.పి. నెంబర్లు 20635/2012, 22564/2012 మరియు 36199/2017లలో నాలుగవ తరగతి ఉద్యోగులు.

(సి) పాఠశాల విద్యాశాఖ: డబ్ల్యు.పి. నెంబర్లు 1425/2019, 973/2020 మరియు బ్యాచ్ కేసులో భాగకాలిక వృత్తి విద్యా శిక్షకులు.

పై కేసులలో, న్యాయస్థానములో అపీళ్ళు దాఖలు చేసినప్పటికీ, స్టే పొందలేక పోయినందువలన, అపీళ్ళ ఫలితానికి లోబడి, క్రమబద్ధీకరణను పూర్వపు వర్తింపుతో అమలు చేయాలనే ప్రొసీడింగుల ధిక్కరణ సంక్లిష్టత ఒత్తిడిలో ప్రభుత్వమున్నది.

అట్టి పరిస్థితుల పునరావృతిని మరియు ఖజానాకు ఇంకనూ కాగల అధిక వ్యయ భారమును దృష్టిలో ఉంచుకొని విస్తృత ప్రజాహితము దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునలు మరియు ఉన్నత న్యాయస్థానము ఇచ్చిన అనేక ఇతర తీర్పులలో అనుసరించబడిన పై నిర్దేశిత తీర్పులలో తెలియజేసిన న్యాయస్థానముల తీర్పులలోని ప్రాతిపదికను తొలగించుట అవసరమని శాసనసభ భావించినది. కాగా అట్టి తీర్పుల నుండి ఉత్పన్నమైన ఎస్ఎల్‌పిలను కొట్టివేయుట జరిగినది. ఆమోదించబడిన కొన్ని ఉత్తరువులకు సంబంధించి ఎస్ఎల్‌పిలను కూడా దాఖలు చేయడమైనది మరియు కొన్ని విషయములు న్యాయ నిర్ణయము కోసం సర్వోన్నత న్యాయస్థానములో పెండింగులో ఉన్నాయి. అయితే వాటిలో సర్వోన్నత న్యాయస్థానము స్టే గ్రాంటు చేసింది. అయినప్పటికీ, అట్టి అన్ని విషయాలలో ఎస్ఎల్‌పిలు దాఖలు చేయబడలేదు. ఫలితంగా కొన్ని విషయములలో జారీచేసిన ఆదేశాలను ప్రభుత్వము పాటించే పరిస్థితి ఏర్పడినది. కొన్ని ఇతర విషయములలో ఎస్ఎల్‌పిలు దాఖలు చేయబడలేదు మరియు కొన్ని ఎస్ఎల్‌పిలలో, ఉన్నత న్యాయస్థానము మరియు ట్రిబ్యునల్ జారీచేసిన అట్టి ఆదేశముల అమలుపై స్టే ఉన్నది.

చేసిన సర్వీసును క్యాజువల్, కాంట్రాక్చువల్ ప్రాతిపదికన పరిగణించుటకు, సదరు సర్వీసును తాత్కాలిక సర్వీసుగా పరిగణించుటకు మరియు పింఛను/సర్వీసు ప్రయోజనముల కొరకు సదరు సర్వీసును లెక్కించు నిమిత్తము, క్రమబద్ధీకరణ పథకము క్రింద ఒక నిర్దిష్ట నియమము ఉండవలెననీ, ఏదేని అట్టి నియమావళి లేదా క్రమబద్ధీకరణ పథకము లేనపుడు, క్యాజువల్/కాంట్రాక్చువల్‌గా చేసిన సర్వీసులను తాత్కాలిక సర్వీసుగా పరిగణించకూడదనీ మరియు అట్టి సర్వీసును పింఛను/సర్వీసు ప్రయోజనములకు లెక్కించరాదనీ, 24, మార్చి 2023వ తేదీగల తీర్పు ద్వారా నెం.1787/2023 సివిల్ అపీలులో గౌరవ సర్వోన్నత న్యాయస్థానము సదరు విషయముపై గల న్యాయ సూత్రమును పునరుద్ఘాటించినది.

ఈ బిల్లు పై లక్ష్యాలను సాధించుటకు ఉద్దేశిస్తున్నది.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1 మరియు 2లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) (సవరణ) బిల్లు, 2024ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

**డా. పి.పి.కె. రామాచార్యులు,**
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.